"వదలండి బాబూ! నేను అలాంటి దాన్ని కాను."

జోగులు కేక అరణ్య రోదనమైంది. మళ్ళీ రోడ్డెక్కాడు. పన్నెండు గంటల పొద్దుదాకా తిరిగినా ఫలితం కనిపించలేదు. జోగులు నీరసంతో రోడ్డు మీద పడిపోయాడు. ట్రాఫిక్‌కి అడ్డం లేదు కనుక ఎవరూ పట్టించుకోలేదు.

మర్రిచెట్టు క్రింద అప్పుడే కారియర్ విప్పుకుంటున్న రిక్షావాడు చూశాడు. పరుగున వచ్చి నీళ్ళు చల్లాడు. జోగులుకి తెలివి వచ్చింది. జోగులుకి వచ్చిన జబ్బు ఏమిటో రిక్షావాడికి తెలుసు. తన క్యారేజి వాడి ముందు పెట్టేడు.

జోగులు సిగ్గుపడలేదు. వద్దనలేదు. గద్దలా వ్రాలాడు, ఆబగా తినేశాడు. ఆకలి తీరింది. రిక్షావాడిలో దేముణ్ణి చూశాడు.

జోగులుకి తను పొద్దుట చూసిన పెద్ద బొజ్జ, లాల్చీ, సూటు గుర్తుకొచ్చారు. వారి 'ఆకలి' తెలిసింది.

తన ఆకలి క్షయం. వారి ఆకలి అక్షయం.

---



# ముందతను

**యన్నంరెడ్డి వెంకటరెడ్డి**

ఊళ్ళో పెళ్ళయితే కుక్కలకి హడావిడన్నట్లు కొత్త సినిమా వస్తే అభిమానుల హడావిడి అంతా యింతా కాదు. ఆ రోజు మొదటి టిక్కెట్టు కోసం ఆరాటపడ్డం - ముందు సీటు కోసం కక్కుర్తి పడ్డం - కళాభిమానులకు పరిపాటే!

బయట గుంపులు గుంపులుగా వున్నారు జనం మురిక్కాలవ మీది దోమల్లాగ! బుకింగ్ దగ్గర రెండు చేతులు పట్టే స్థలంలో ఆరు చేతులు నెట్టడానికి ప్రయత్నిస్తున్నారు, బొక్క కోసం కాట్లాడే కుక్కల్లాగ!!

మూలశంకకు
త్వరగా
నమ్మకమైన
హెడన్సా
విరేచనముతో
చికిత్సను పొందండి
– శస్త్రచికిత్స
అవసరములేదు!

టిక్కెట్ తీసుకున్నవాడు బయటపడడం మహా ఘనమయి - దారీ తెన్నూ కానరాక పద్మవ్యూహంలో చిక్కిన అభిమన్యునిలా తత్తరబోయి, బిత్తరబోయి చూశాడు.

టిక్కెట్టు తీసుకుని బయటపడ్డాడు- పంజరం నుంచి వేరయిన పక్షిలా!

ముకుందరావుకు గొంతెండిపోయింది కాబోలు. సోడా ఒకటి కొట్టించుకుని, కిళ్ళీ ఒకటి కట్టించుకుని, సిగరెట్టు ముట్టించుకుని వెళ్ళబోయాడు. ఏమనుకున్నాడో ఏమో, పరీక్షలకెళ్ళే కుర్రాడు కాపీలు సరిచూసుకున్నట్టే చూసుకుని - ఒక నిర్ధారణకు వచ్చి హాల్లోకి అడుగెట్టాడు ముకుందరావు.

రంభని చూసిన కళ్ళతో రత్తమ్మని చూస్తే ఎలా వుంటుందో వెలుతుర్లోంచి వచ్చిన ముకుందరావుకు చీకటి రత్తమ్మలా వుంది. రంభ చేజారి పోగా గత్యంతరం లేక రత్తమ్మని చూడటానికే నిశ్చయించుకున్నట్లు - వెలుతురు కనపడకపోయేసరికి కళ్ళు చీకటికి అలవాటుపడ్డాయి. ఫలితంగా, చెదురు మదురుగా కుర్చీలు కనపడ్డాయి.

గుడ్డోడిలా తడుముకుంటూ ముందుకు నడిచాడు. అలసిపోయిన కష్టజీవిలా కూలబడ్డాడు. గాలి లేక బాధపడుతున్నవాడిలా గుండెల నిండా గాలి పీల్చుకుని విడిచేడు.

రికార్డులాపి న్యూస్ మొదలేసేరు.

మాష్టారు క్లాసులోకి వచ్చినా గుసగుసలు తగ్గనట్టే సినిమా మొదలయినా రణగొణ ధ్వనీ, సీట్ల గొడవలూ యింకా పోలేదు.

"పొగ త్రాగరాదు" తెరమీద స్లైడు పడింది.

పొగ త్రాగని వారికి ఫరవాలేదు గానీ, త్రాగేవారికి "మర్చిపోయారేం?" అన్నట్టు వుంటుందా స్లైడు. అది వేయడమే తడవుగా ముకుందరావు- నోట్లోంచి పొగలు కక్కుతున్నాడు.

ముకుందరావు ముందు కూర్చున్నతను కాబోలు, సిగరెట్ అంటించుకుందుకు నిప్పును సైగల్తో అడుగుతున్నాడు. ముకుందరావు అటువంటి కుర్రకారుకు సిగరెట్ యివ్వడు. అటువంటి వాళ్ళు సిగరెట్ త్రాగకూడదనే ముకుందరావు వుద్దేశ్యం.

"కుర్రకారు చేష్టలు మరీ వెకిలిగా తయారవుతున్నాయి. ఈ బుద్ధంతా పోయే కాలానికి కాక మరి దేనికి...." తన కొడుకు.... యింతటి నవనాగరిక ప్రపంచంలో పుట్టిన తన ఇరవయ్యేళ్ళ కొడుకు.. హోటలుకైనా వెళతాడూ....తనకొడుక్కీ వీడికీ పోలికేమిటి? అసలు పెద్దవాళ్ళను నిప్పడగడానికైనా బుద్ధుండొద్దు. పైగా పేద్ద స్టైయిల్‌గా సైగ చేస్తూ అడుగుతున్నాడు. ఛి....ఛీ....వెధవ కాలం....సిగరెట్ త్రాగడం ఫ్యాషన్, జులపాలు పెంచడం ఫ్యాషన్, అమ్మాయికీ, అబ్బాయికీ తేడా కనిపెట్టకపోవడం ఈనాటి ఫ్యాషన్‌లలో గ్రేట్...." సినిమా నుంచి మళ్ళీ ఇలా సాగుతున్నాయి ముకుందరావు ఆలోచనలు.

విశ్రాంతి.

లైట్లు వెలిగాయి.

ముకుందరావు కాలరు సరిచేసుకుని కాలు ముందు కుర్చీపై పెట్టేడు. కాలు ముందతనికి తగిలింది. ముందతను వెనకకు తిరగలేదు.

ముకుందరావు ముందతనికి 'సారీ' చెప్పబోయి కోపంతో ఊగిపోయి మనిషి రెచ్చిపోయి తలమీద కొట్టేడు.

"ఎవడ్రా నువ్?" అని వెనక్కి తిరిగి "నా....న్నా...." అంటూ ఒక్క గెంతుతో బయటికి పరుగులంకించుకున్నాడు- ముందతను